

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట


# అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ..

- తెలంగాణ రాష్ట్రం ఏ ఆశయంతో అయితే ఏర్పడిందో ఆ దిశగా
- మనమందరం కృషి చేయాలి...?
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి జూన్ 2 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సర్వం త్యాగం చేసిన అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాల సాధన దిశగా అందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఆదివారం ఐ డి ఓసి ఆవరణలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించారు అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏ ఆవయంతో అయితే ఏర్పడిందో ఆ దిశగా మనమందరం కృషి చేసి ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయం ఆర్థిక ఫలాలు అందించే విధంగా రాష్ట్ర అభివృద్ధి కృషి చేయాలని పెర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం పేదరికంలో ఉండి అభివృద్ధికి నోచుకోలేదని అన్ని రకాల వనరులు ఉన్నా ఆశించిన స్థాయిలో అభివృద్ధి కాకపోవడంతో నిళ్ళు, నిధులు ఉద్యోగాల కొరకు దశాబ్దాల కాలం పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని పెర్కొన్నారు. సాధించుకున్న రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగు నిరు , తాగునీరు అందేవిధంగా ప్రభుత్వ కృషి చేస్తుందని , ఇదే క్రమంలో ఉద్యోగ ఖాళీలు అన్ని భర్తి చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం ప్రైవేటు రంగంలో సైతం అధిక ఉద్యోగాలు పొందేందుకు ప్రభుత్వం ఉత్తమ పారిశ్రామిక విధానం అవలంభిస్తుందని కలెక్టర్ తెలిపారు.రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం , సామాజిక న్యాయం ప్రతిపాదికగా సమస్త ప్రజానికానికి పంపిణీ జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం పురోగమిస్తుందని వెల్లడించారు.

పారదర్శకంగా ప్రజా పాలన

తెలంగాణలో ఇప్పుడు ప్రజా పాలన కొనసాగుతోందని, డిసెంబర్‌లో అధికారం చేపట్టిన ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలకి పెద్ద పీట వేసిందన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకున్న అసలు సిసలైన మూర్పులకు శ్రీకారం చుట్టిందన్నారు.అటు పరిపాలనలో పారదర్శకతతో పాటు ప్రజలకు జావాబు దారీగా ఉండే ప్రజాస్వామిక



అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్

వాతావరణాన్ని నెలకొల్పిందన్నారు. ప్రజలకిచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. నేటి ప్రభుత్వం అభివృద్ధి , సంక్షేమ పథకాలకై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. డిజెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు సరికొత్తగా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించిందని ప్రభుత్వ అధికారులను జిల్లాలోని ప్రతి పల్లె పల్లెకు బస్తీకి పంపించి గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. సంక్షేమా పథకాలకు అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు.

మహాలక్ష్మి తో మహిళలకు ఉచిత ప్రయాణం

కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసిందన్నారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిందని, ఇప్పటి వరకు వనపర్తి జిల్లాలో దాదాపు 61 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకున్నారన్నారు. ప్రయాణ చార్జీల భారం తగ్గిపోవడంతో మహిళలు దాదాపు రూ. 24కోట్ల 84 లక్షలు ఆదా చేసుకున్నట్లయిందన్నారు.

ప్రజా సమస్యలు తీర్చేందుకు ప్రజావాణి



ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , జిల్లా స్థాయి అధికారులు , ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ,ప్రజలు

జిల్లాలోని ప్రజలు వివిధ సమస్యలు తీర్చేందుకు కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని , ఇట్టి కార్యక్రమంలో ప్రజలనుండి ఆర్టీలను స్వీకరించి వాటి పరిష్కారానికై ఎప్పటికప్పుడు సంబంధిత శాఖాధిపతులకు సూచనలను ఇచ్చి పరిష్కరించడం జరుగుతున్నదని వెల్లడించారు.

1,74,993 మంది రైతులకి భరోసా లబ్ది

యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం జిల్లాలోని రైతులందరికి రైతు భరోసా నిధులు పంపినీ చేసిందన్నారు. వనపర్తి జిల్లాలో 1,74,993 మంది రైతులకు సుమారుగా రూ.180 కోట్ల 50 లక్షలు వారి ఖాతాలలో జమ చేచడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేనంత వేగంగా మే 6తేదీలోగా నేరుగా జీల్లాలోని 1,74,993 మంది రైతుల బ్యాంక్ ఖాతాలో ఈ నిధులు జమ చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం మంచి వర్షాలు కురుస్తామని ఇప్పటికే వాతావరణ శాఖ తెలియజేసిందని, జిల్లాలో రైతులకు కావలసిన నైపుణ్యమైన విత్తనాలు ,ఎరువులు ఉన్నాయన్నారు. వ్యవసాయ శక అధికారులతో సంప్రదించి నైపుణ్యమై విత్తనాలు కనుక్కొని అధిక దిగుబడి సాధించాలని , మానవాళికి ఆహారాన్ని అందించడంలో వనపర్తి జిల్లా రైతులు తమ వంతు సహాకారం అందించాలని కోరుతున్నారని తెలిపారు.

బడి బయట పిల్లలు ఉండోద్దని బడి బాట కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాన్ని ప్రరాంభించిందన్నారు. అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసిందని తెలిపారు. జూన్ 12న పాఠశాలల ప్రారంభానికి ముందే జిల్లా అంతటా బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, బడిలో చదివే పిల్లల తల్లుల భాగస్వామ్యాన్ని పెంచటం -మిగతా4లో..

# బిఆర్ఎస్ విజయకేతనం..

- ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానం బిఆర్ఎస్ కైవసం
- 109 ఓట్ల మెజార్టీతో నవీన్‌రెడ్డి ఘన విజయం
- 1437 ఓట్లు పోలుకాగా 21 ఓట్లు ఇన్‌వ్యాలిడ్ బిఆర్ఎస్ అభ్యర్థికి 762 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డికి 653 ఓట్లు
- బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 02 ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయ దుందుభి మోగించింది. మొదటి నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డికి సంఖ్యాబలం ఉన్నప్పటికి క్రాస్ ఓటింగ్ పెద్ద ఎత్తున జరిగిందని ఊహాగానాలతో మన్నె జీవన్‌రెడ్డి తెరమీదికి వచ్చారు. మొదట జీవన్‌రెడ్డి ఎంపి టికెట్ ఆశించినప్పటికి కొన్ని రాజకీయ సమీకరణాల దృష్ట్యా టికెట్‌ను జీవన్‌రెడ్డికి కేటాయించారు. ఇదిలా ఉండగా గత మార్చి 28న జరిగిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 1439 ఓట్లు ఉండగా 1435 ఓట్లు పోలయ్యాయి.

టిఆర్ఎస్ అభ్యర్థి విజయకేతనం...

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నికలో బిఆర్ఎస్ నవీన్‌కుమార్‌రెడ్డి విజయం సాధించారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఉప ఎన్నిక కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గం.లకు పోలింగ్ ప్రారంభమైంది. పోలైన ఓట్లను, బ్యాలెట్ పేపర్ లెక్కింపు చేశారు. వ్యాలిడ్, ఇన్ వ్యాలిడ్ ఓట్లను లెక్కించి వ్యాలిడ్ ఓట్ల నుండి కోటా నిర్ణయించారు. మొత్తం 1437 ఓట్లు పోల్ కాగా 1416 వ్యాలిడ్ ఓట్లు 21 ఇన్ వ్యాలిడ్ ఓట్లు పోలయ్యాయి. 709 ఓట్లు కోటాగా నిర్ణయించి వ్యాలిడ్ ఓట్లు అభ్యర్థుల వారిగా మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కించగా బిఆర్ఎస్ అభ్యర్థికి 762 ఓట్లు,




విజేతగా నవీన్‌రెడ్డిని ప్రకటిస్తున్న జిల్లా రిటర్నింగ్ అధికారి రవినాయక్

కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డికి 653 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి సుదర్శన్‌గౌడ్‌కు ఒక ఓటు పోలయ్యాయి. కోటా ఓట్లు వచ్చి గెలుపొందిన నవీన్‌కుమార్‌రెడ్డికి రిటర్నింగ్ అధికారి జి. రవినాయక్ ఎన్నిక పత్రం అందజేశారు. కౌంటింగ్‌కు పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## తెలంగాణ నిరంతర ప్రగతిశీల రాష్ట్రంగా..

# యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుంది...

- తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలు
- తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలొదిన అమరవీరులకు ఘన నివాళులు...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 02 ప్రభాతవార్త:**తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలను రూపొందిస్తోందని, రైతుల సంక్షేమానికి వ్యవసాయ పురోగతికి అవసరమైన కార్యచరణ ప్రణాళికను అమలు చేస్తూ రైతు భరోసా, రైతు పథకాల అమలుతో పాటు వ్యవసాయ కమిషన్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ప్రారంభించిందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ మైదానంలో ఘనంగా నిర్వహించాయి. జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవ వేడుకలు నిర్వహిస్తున్న శుభ సందర్భంగా విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు, ఇతర ప్రముఖులకు, జిల్లా అధికారులకు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మిత్రులకు కలెక్టర్ హృదయ పూర్వక



జాతీయ పతాకావిష్కరణ వేడుకలో కలెక్టర్, ఎస్పీ

శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం నిర్వహించిన తొలి, మలి దశ ఉద్యమంలో ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమరవీరులందరికి ఘన నివాళులర్పిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం అవతరించి నేటికి పది వసంతాలు పూర్తి చేసుకొని 11వ వసంతంలోకి అడుగు పెట్టి నిరంతర ప్రగతి శీల రాష్ట్రంగా యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నదని చెప్పారు. తెలంగాణ ఏ ఆశయంతో అయితే ఏర్పడిందో ఆ దిశగా మనందరం అందరి ఆశయాల మేరకు కృషి చేసి స్వేచ్ఛ, సామాజిక న్యాయం పాటించి రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం, సామాజిక న్యాయం ప్రాతిపదికగా సమస్త



అమరుడు జంగం శంకర్ కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజానీకానికి పంపిణీ జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం పురోగమిస్తున్నదన్నారు. సకల జనుల సంక్షేమానికి పాటు పడుతున్నది, ప్రణాళికబద్ధమైన విధానాలు, ఆర్థిక క్రమ శిక్షణ, ప్రజల సహకారంతో అన్ని రంగాల్లో మనం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలను రూపొందిస్తుందని, రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి అవసరమైన కార్యచరణ ప్రణాళికను అమలు చేస్తూ రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాల అమలుతో పాటు వ్యవసాయ కమిషన ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులందరికి రైతు భరోసా నిధుల పంపిణీ చేసిందని, జిల్లాలో 7.38లక్షల ఎకరాలకు రూ.369.21కోట్ల నిధులను విడుదల చేసిందన్నారు. గతంలో ఎన్నండు లేనంత వేగంగా మే 6వ తేదీలోగా నేరుగా జిల్లాలోని 3లక్షల 80వేల మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో ఈ నిధులు జమ చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వినూత్నంగా రైతు నేస్తం -మిగతా4లో..

## సూది మందు వికటించి

# గర్భిణీ మహిళ మృతి...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 02 ప్రభాతవార్త:** సూది మందు వికటించడంతో గర్భిణీ మహిళ మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల పద్మ(33) రెండవ కాన్పు కోసం పురిటి నొప్పులతో బాధపడుతూ ఆదివారం ఉదయం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రియాంక ఆసుపత్రికి వచ్చారు. డాక్టర్ లేకపోవడంతో ఆసుపత్రిలో ఉన్న వైద్య సిబ్బంది స్కానింగ్ నిర్వహించి సూది మందు ఇచ్చారు. కొద్దిసేపటికి పరిస్థితి విషమించడంతో నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్య సిబ్బంది కుటుంబ సభ్యులకు తెలిపారు. హుటాహుటిన గర్భిణీ మహిళను జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడున్న వైద్యులు పరీక్షించి కడుపులో ఉన్న పాపతో పాటు గర్భిణీ కూడా మృతి చెందినట్లు నిర్ధారించారు. ప్రియాంక ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే



ఆసుపత్రి ఎదుట ఆందోళన చేస్తున్న మృతురాలి కుటుంబ సభ్యులు (ఇన్‌సెట్లో) ఎర్రోళ్ల పద్మ ఫైల్ ఫోటో

గర్భిణీ మృతి చెందిదని కుటుంబ సభ్యులు రోడ్డుపై భైఠాయించి ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని నిరసన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న సీఐ కనకయ్య, ఎస్ఐ గోవర్ధన్, పోలీసులు రోడ్డుపై భైఠాయించిన వారిని నచ్చజెప్పి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మృతురాలికి భర్త మహేందర్ ఒక పాప ఉన్నారు. భర్త మహేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అట్టహాసంగా ఆవిర్భావ వేడుకలు..

**జెండా ఆవిష్కరించిన రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖ ముఖ్య కార్యదర్శి ఏ.వాణిప్రసాద్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అమరవీరుల స్తూపం వద్ద నివాళి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 02 ప్రభాతవార్త :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆర్‌అండ్‌బి అతిథిగృహం వద్ద ఉన్న అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖ ముఖ్య కార్యదర్శి, మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ అబ్జర్వర్ ఎ.వాణి ప్రసాద్, జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రవినాయక్



జాతీయ జెండావిష్కరణ చేసి సెల్యూట్ చేస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రసాద్ దృశ్యం

మాట్లాడుతూ అభివృద్ధికి పునరంకితమవుదాం అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సమీకృత కలెక్టరేట్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ చేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న వాణిప్రసాద్, కలెక్టర్ రవినాయక్, అదనపు కలెక్టర్ శివేంద్రప్రసాద్

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్..**

గద్వాల ప్రతినిధి జూన్ 2 ప్రభాతవవార్త : జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు గనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ పోలీసులు గౌరవ వందనంతె జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు , సాధించిన ప్రగతి గురించి కలెక్టర్ తన ప్రసంగంలో వివిరిస్తూ , తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరించి నేటితో పదేండ్లు నిండాయని, ఆదివారం జిల్లాలో దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తుందని తెలిపారు. డిసెంబర్ 28 నుండి జనవరి వరకు ప్రజా పాలనా కార్యక్రమం నిర్వహించి 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసిందన్నారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం జరిగిందని , ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని అన్నారు. ఉచిత గృహ విద్యుత్తును అందించే గృహ జ్యోతి పథకాన్ని , మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పతకం 29,384 ప్రభుత్వ గ్రూప్-1,2,3,4నియామకాలపై దృష్టి సాధించిందన్నారు. త్వరలోనే గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 11,062 టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటీఫికేషన్ జారీ చేసిందని తెలియజేవారు. యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం రాష్ట్రంలో ని రైతులందరికి రైతు భరోసా నిధులు ఒక కోటి 57 లక్షల 51 వేల ఎకరాలకు రూ.7,625 కోట్ల నిదులను



రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జాతీయ జెండావిష్కరణ చేస్తున్న కలెక్టర్ సంతోష్

విడుదల చేసిందని ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసిందన్నారు. పాఠవాలల ప్రారంభానికి ముందే రాష్ట్రంమంతటా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి బడిలో చదివే పిల్లల తల్లుల భాగస్వామ్యాన్ని పెంచటం ద్వారా విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నిరు. పాఠశాలల్లో పు:ప్రారంభం అయ్యేలోపు అందించడం జరుగుతుందన్నారు. దీనితో జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక





నివాళులు అర్పిస్తున్న, ఎస్పీ,కలెక్టర్ ,జడ్పి చైర్మన్ , బల్దీయా చైర్మన్





చేయుతను అందించే కార్యక్రమాలు చేపట్టడం జరుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. అంతకు ముందు స్మృతి వనంలోని అమరవీరుల స్మారక స్థూపానికి , జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గల 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమములో తమ ప్రాణాలను అర్పించిన పాస్యం సర్వరెడ్డి, కొట్టం వేణుగోపాల్ అమరవీరులకు జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ ఘన నివాళులు అర్పించారు. ఈ వెడుకల్లో జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత, జిల్లా ఎస్పి రితిరాజ్ , అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్ డి ఓ రామ్ చందర్, కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి వీర బద్రప్ప , వివిద శాఖల అధికారులు, పుర ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగ ఫలితమే స్వరాష్ట్ర వేడుకలు...

### సబ్ రిజిస్టార్ కార్యాలయంలో అవతరణ దినోత్సవ సంబురాలు

**కల్వకుర్తి, జూన్ 2, ప్రభాతవార్త:** అనాటి ఉద్యమకారుల త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, నేడు అనుభవిస్తున్న ఫలాలు వారి త్యాగాలతో వచ్చాయని కల్వకుర్తి సబ్ రిజిస్ట్రార్ సింధూజయాదవ్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం కార్యాలయ ఆవరణలో ఉదయం 9 గంటలకు కార్యాలయ సిబ్బంది, దస్తావేజు లేఖర్లతో కలిసి సబ్ రిజిస్ట్రార్ సింధూజయాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కొద్దిసేపు అమరులకు నివాళులర్పించారు. కార్య క్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది ప్రవీణ్‌కుమార్, నాగలక్ష్మి, రఘు, మధుసూదన్‌రావు, హరీష్‌రావు, అజ్మల్, శివ, సిరియాల్, స్వప్న, దస్తావేజు లేఖర్లు క్రాంతికుమార్, నారాయణరెడ్డి, రాధకృష్ణ, నవాజ్ తదితరులు ఉన్నారు.



## ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని సన్మానం చేసిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి జూన్ 2 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలిచిన నవీన్ కుమార్ రెడ్డిని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఆదివారం ఘనంగా సన్మానించారు. గద్వాల ఎమ్మెల్యే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ బలపరిచిన అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి పైన 111 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి రాజశేఖర్ వైస్ ఎంపీపీలు, ఆనంద్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, నవీన్ రెడ్డి, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు

**గద్వాల ప్రతినిధి జూన్ 2 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల భాగంగా ఉద్యమ నాయకుడు బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం క్యాండిల్ ర్యాలీలో బిఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు గద్వాల అబ్బు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్, గద్వాల ఎంపీ ఎన్నికల ఇంచార్జి ఇంతియాజ్ , మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్‌లో బీఆర్ఎస్ విజయోత్సవ ర్యాలీ..!!

**భూత్పూర్, జూన్ 2, ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డి విజయం సాధించడంతో ఆదివారం భూ త్పూర్ పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వ హించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు చౌరస్తాలో పెద్ద ఎత్తున బాణా సంచాలు కాల్చి, స్వీట్లు పంచి పెట్టుకుని సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనెమోని సత్య నారాయణ, టి మురళీధర్‌గౌడ్, సత్తూర్ చంద్రశేఖ ర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, కదిరె అశోక్‌రెడ్డి, గడ్డం యాదయ్య, సత్తూర్ సురేష్‌గౌడ్, నరేష్‌గౌడ్, గడ్డంరాములు, మొహ్మద్ సాధిక్, పులగుర్ల మల్లేష్, సత్తూర్ అశోక్‌గౌడ్, రాము రాథోడ్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా ..

### ఐఎన్‌టియుసి మండల అధ్యక్షుడుగా, ప్రభుదాస్ ఎన్నిక

**అమరచింత జూన్ 2 ప్రభాతవార్త :** కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని అమరచింత మండల ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులుగా నియమాక పత్రం ఆదివారం ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి డిసిసి జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘముగా ఐ ఎన్ టి యు సి పనిచేస్తుందని కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఒ ఎన్ టి యు సి నాయకుల కార్మికులకు అండగా ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పెద్ద బాలరాజ్ జానిస్ట్ ఉన్నారు.



## త్రైత సిద్ధాంత భగవద్గీత సత్సంగం

**కెటిదొడ్డి, జూన్ 02 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కెటిదొడ్డి మండల కేంద్రంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక కెటిదొడ్డి కమిటి సభ్యుల ఆధ్వర్యంలో దివంగత డబ్బా రాములు ఇంటి వద్ద త్రైత సిద్ధాంత భగవద్గీత సత్సంగం ప్రచారం చేయడం జరిగింది భగవద్గీతలోని పురుషోత్తమ ప్రాప్తియోగం అధ్యాయం నందు 16 శ్లోకము క్షర పురుషుడు అని జీవాత్మ గురించి, అక్షర పురుషుడు అని ఆత్మ గురించి, 17వ శ్లోకంలో పురుషోత్తముడు అని పరమాత్మ గురించి చెప్పారు. అంటే జీవాత్మ ఆత్మ పరమాత్మ అనే మూడు ఆత్మలు ఆధ్యాత్మికంలో ముఖ్యమైనవి అని అర్థం. దీని ఆధారంగానే త్రైత సిద్ధాంత భగవద్గీతను గురువు వ్రాశారు. ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదన చేసి శాస్త్ర బద్ధతతో కూడిన జ్ఞానంను అందించారు. త్రిమత ఏకైక గురువు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సు అవార్డు గ్రహీత శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మతో ధర్మముల స్థాపన జరుగుతుంది. అదే త్రైత సిద్ధాంతం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక కెటిదొడ్డి కమిటి అధ్యక్షుడు, సభ్యులు కృష్ణమూర్తి, జగదీష్, అంజనమ్మ, ప్రసాద్, సురేష్, శివరాజ్, వీరేష్, రఘు, రేణప్ప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## అమరచింత పెద్ద చెరువు అధ్యక్షుడిగా పోసిరి విష్ణు ఎన్నిక



**అమరచింత జూన్ 2 ప్రభాతవవార్త :** పెద్ద చెరువు ఆయకట్ట రైతుల సమావేశం తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాశ్ రెడ్డి సమక్షంలో అమరచింత పెద్ద చెరువు నూతన కమిటీని ప్రకటించారు అధ్యక్షులుగా పోసిరి విష్ణును రైతుల ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు విరితో పాటు సభ్యులుగా ఎన్నికయ్యారు. పెద్ద చెరువు ఆయకట్టదారుల చిన్న, సన్న కారు రైతులు సమస్యల పరిష్కారం కోసం రైతులు తెలిసినట్టుగా ఉండాలని చెరువు అభివృద్ధికి అందరు కృషి చేయాలని వారు కోరారు అనంతరం స్టిరింగ్ కమిటీ సభ్యులుగా అయూబ్ ఖాన్, వెంకట్ రెడ్డి, శ్యామ్, నామాల కృష్ణయ్య నరసింహరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవ వేడుకలు..

### - ఆనందోత్సాహాల మధ్య సంబురంగా వేడుకలు

**దేవరకద్ర, జూన్ 02 ప్రభాతవార్త:** దేవరకద్ర, కౌకుంట్ల మండలాల లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే స్థానిక యంపీడిఓ, తహశీల్దార్, మండల మహిళాసంఘం భవనం, ఏస్టీఓ కార్యాలయం వద్ద ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మేజర్ గ్రామపంచాయతీ వద్ద మాజీ సర్పంచ్ కొండ విజయలక్ష్మీ, ఈఓ సీత్యానాయక్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలాగే మండలంలోని ఆయా గ్రామాలలో కూడ ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల వద్ద కూడ ఈ వేడుకలను నిర్వహించారు. పంచాయతీ కార్యాలయాల వద్ద జెండాలు ఆవిష్కరించి, స్వీట్లు పంచిపెట్టారు.

**కౌకుంట్లలో..** కౌకుంట్ల మండలంలో కూడ ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వకార్యాలయాలు, పాఠశాలలలో వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



దేవరకద్ర పంచాయతీ వద్ద జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు,అధికారులు



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



బస్వాయపల్లి వద్ద జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



కోయిల్‌సాగర్ వద్ద ఆవిష్కరిస్తున్న నాయకులు

## పాలమూరు ఎమ్మెల్సీ విజయంతో కాంగ్రెస్ పతనం ఆరంభం..!!

**భూత్పూర్, జూన్ 2, ప్రభాతవార్త :** పాలమూరు ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బీఆర్ఎస్ విజయంతో కాంగ్రెస్ పతనం ఆరంభమైందని, కాంగ్రెస్ కల్లబొల్లి మాటల్ని ప్రజలు నమ్మరని బీఆర్ఎస్ భూత్పూర్ మండల అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఫలితం వెలువడి బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డి విజయం సాధిం చిన సందర్భంగా ఆదివారం ఉదయం తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ విజయంతో కాంగ్రెస్‌కు గడ్డుకాలం మొదలైందని, జూన్ నాల్గో తేదీన పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో ఎంపిగా బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు ఖాయమని పేర్కొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ఎన్ని వాగ్దానాలు చేసినప్పటికి, గ్యారంటీలు ప్రకటించిన ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్‌ను నమ్మలేదని అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఫలితం బీఆర్ఎస్‌నే వరించడంతో రాష్ట్రంలో ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తు న్నారని మరోసారి రుజువైందని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు ప్రజల నుంచి పూర్తి మద్దతు ఉందని, కల్లబొల్లి కాంగ్రెస్ మాటల్ని ప్రజలు విశ్వసించరని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మనెమోని సత్యనారాయణ, సత్తూర్ నారాయణగౌడ్, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మూస సాయిలు, టి మురళీధర్‌గౌడ్, కొత్తమొల్లర నర్సింహులు గౌడ్, నరేష్‌గౌడ్, పులగుర్ల మల్లేష్, మొహ్మద్ సాధిక్, బోల వెంకట్రాములు, గడ్డం రాములు, రామకృష్ణ, అజీజ్, జాకీర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

## అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ:ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 02 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాఆవిష్కరించి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహోజ్వల చరిత, గొప్ప సాంస్కృతిక వారసత్వం ఉన్న రాష్ట్రం తెలంగాణ. సంప్రదాయ విలువలు, ఆధునికత మేళవించిన రాష్ట్రం తెలంగాణ. సుంపన్నమైన సహజ వనరులు, అద్భుతమైన మానవ వనరులతో విభిన్నమైన రంగాల్లో సుస్థిర అభివృద్ధికి చిరునామ తెలంగాణ రాష్ట్రమని కొనియాడారు. భిన్న సంస్కృతులను, భిన్న ప్రాంతాల ప్రజలను అక్కున చేర్చుకుంటూ మినీ భారత్ లాగా విలసిల్లే తెలంగాణ రాజధాని హైదరాబాద్ భిన్నత్వంలో ఏకత్వానికి, సౌభ్రాతృత్వానికి గొప్ప ప్రతీకగా నిలుస్తుందన్నారు. భారత అభివృద్ధి ప్రయాణంలో తెలంగాణ మరింత కీలక భూమిక పోషించాలని, అభివృద్ధిలో రాష్ట్రం మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని మనసారా అకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పిటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

## తిరుచ్చివాహనంపై ఊరేగిన వెంకటేశ్వరస్వామివారు

### -మన్యంకొండలో దక్షిణకట్ట వరకు ఘనంగా సేవ -అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి దర్శనం

**దేవరకద్ర, జూన్ 02 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొం డ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను ధక్షిణకట్ట వరకు నిర్వహించారు. అక్కడ కూడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్మరణ, కాగడాల వెలుతురులో స్వామి వారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న అర్చలు (ఇన్‌సెట్‌లో) అలంకరణలో స్వామివారు

## విద్యార్థులను సన్మానం చేసిన జిల్లా కలెక్టర్ సంతోష్..

**గద్వాల ప్రతినిధి జూన్ 2 ప్రభాతవార్త :** ఆదివారం ఐడిఓసిలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో 2023 -2024 విద్య సంవత్సరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివి 10 జీపిఎ సాధించిన తొమ్మిది మంది విద్యార్థులను కలెక్టర్ బి.ఎం సంతోష్ జ్ఞాపిక , ప్రశంసా పత్రంతో అభినందించారు. పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే చివరి నుంచి రెండో స్థానంలో నిలవడంతో వచ్చే విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు , ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు స్ఫూర్తిగా ఉండేలా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎస్ ఎస్ సిలో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించినట్లు చెప్పారు అలాగే 100శాతం ఫలితాలు సాధించిన ఎనిమిది ప్రభుత్వ పాఠశాలల యాజమాన్యాలను సన్మానించారు. 9 జిపిఏ పైగా సాధించిన 335 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంబంధిత ప్రధానోపాధ్యాయులచే ప్రశంసా పత్రాలు అందజేసినట్లు జిల్లాలో బడి బయటి పల్లలను బడిలో చేర్పించడమే కాక బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయి అధికారులను ఆయా ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పటి నుంచే ప్రత్యే అధికారులుగా నియమించి పర్యవేక్షణ చేయించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. సబ్జెక్టు టీచర్ల కొరత లేకుండా టీచర్స్ రిక్రూట్మెంట్ ద్వారా నియామకం చేపట్టే వరకు అవసరమైన చోట విద్యావలంటీర్ల ను తీసుకునేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు.



## ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు..

### మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ పి. నరసింహగౌడ్



**మక్తల్, జూన్ 02 ప్రభాతవార్త :** ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ నరసింహగౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ శ్రేణులు ఈ గెలుపుతో పొంగిపోకుండా భవిష్యత్తులో జరిగే స్థానిక సస్థల ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం కోసం బిఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు డబ్బులకు అమ్ముడుపోరని తెలంగాణ ప్రజల ఆకాంక్షల వైపే నిలబడతారని ఈ ఎమ్మెల్సీ ఎన్నిక రుజువు చేసిందని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన నవీన్‌కుమార్‌రెడ్డికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## సివిల్స్‌టాపర్ అనన్యరెడ్డిని సన్మానించిన కొండ ప్రశాంత్‌రెడ్డి



**దేవరకద్ర, జూన్ 02 ప్రభాతవార్త:** సివిల్స్ టాపర్ అనన్యరెడ్డిని ఆదివారం దేవరకద్ర బిజేపి నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. అడ్డాకుల మండల పొన్నకల్ గ్రామానికి చెందిన దోనూర్ అనన్యరెడ్డి సివిల్ సర్వాసెస్ ఆల్ ఇండియా 3వ ర్యాంకు సాదించిన విషయం విధితమే. దీంతో సివిల్స్ టాపర్ అనన్యరెడ్డిని కొండ ప్రశాంత్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బుచ్చన్న, రవి, సూర్యనారాయణ, సునిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా మదర్స్‌డే వేడుకల్లో ఎమ్మెల్యే



**దేవరకద్ర, జూన్ 02 ప్రభాతవార్త:** అమేరికాలో ఆదివారం జరిగిన మదర్స్‌డే వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆక్కడ న్యూజెర్సీలోనున్న అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్వర్యంలో కళావేధిక సమర్పణలో ఈ మదర్స్‌డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డిని అమెరికన్ తెలుగు అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## ఘనంగా మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు..!!



**భూత్పూర్, జూన్ 2, ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఆదివారం జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. చైర్మన్ బస్వరాజ్‌గౌడ్‌ను నాయకులు శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి నాయకులు సరస్పరం స్వీట్లు పంచిపెట్టారు. చైర్మన్‌ను సన్మానించిన వారిలో పార్టీ సీనియర్ నాయకులు టి మురళీధర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం రాములు, మొహ్మద్ యాసిన్, మొహ్మద్ సాధిక్, జాకీర్, సలీం తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలు



**అమరచింత జూన్ 2 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ రెడ్డి 111 ఓట్లతో ఘన విజయం సాధించిన సందర్భంగా ఆదివారం బిఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ అనంతరం బస్టాండులో బాణసంచి కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు , అక్కల నరసింహులు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం రోజు టిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్ తరానికి శుభసూచకమని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



**మల్దకల్‌లో..** తెలంగాణ రాష్ట్రంలో గద్వాల్‌ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉపాయనిక విజయోత్సవ సందర్భంగా మల్దకల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు బాణా సంచార కాల్చి సంబరాలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ వీరన్న మండల పార్టీ అధ్యక్షులు వెంకటన్న ఎంపిటిసి జయము నర్సింలు ఎంపిటిసి లక్ష్మన్న ఎంపిటిసి పెద్దొడ్డి రాజు మాజీ సర్పంచ్ యాకోబు మాజీ సర్పంచ్ నరేందర్ తిమ్మరాజు పరుశురాముడు తిమ్మప్ప టిఆర్ఎస్ శ్రేణులు ,వార్డ్ మెంబర్లు గోవింద కిష్టన్న వీరన్న బద్రి తిమ్మప్ప గోకారి , కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు












**కల్వకుర్తి, జూన్ 02 ప్రభాతవార్త:** ఉద్యమ పునాదుల మీద ఏర్పడిన తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధిపరుస్తూ అన్ని వర్గాలకు నూతన రాష్ట్ర ఫలాలను అందించేందుకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికి తెలంగాణను ఆదర్శవంతంగా చూయిస్తున్న ఘనత ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిదేనని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కల్వకుర్తి పట్టణంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవిర్భావ ఉత్సవాల్లో భాగంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, కళాశాల్లో జెండా విష్కరణ గావించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జాతీయ జెండావిష్కరణ చేసి తహసీల్దార్ కార్యాలయ ముందు భాగంలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులను స్మరిస్తూ ఘన నివాళులర్పించారు. అదే విధంగా పాలమూరు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వలస పాలనలో ఆగమైన సబ్బండ వర్గాల ఆకాంక్షను నేరవేర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల అకాంక్షలు నేరవేర్చేందుకు విద్యార్థి, ఉద్యోగ, కార్మిక, కర్షక వర్గాలు విరోచిత పోరాటం ద్వారా తెలంగాణ రాష్ట్రం సహకారమైందన్నారు. ఆవిర్భావ వేడుకల్లో భాగంగా తెలంగాణ ఉద్యమ ఘట్టాలను స్మరిస్తూ చేసిన నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఆనాటి ఉద్యమకారులు, కళాకారులు ధూంధాంల నిర్వాహకులు తమ అనుభవాలను పంచుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భాగమైన పాత్రికేయులు, ఉద్యోగ సంఘాలు, కార్మిక, కర్షక సంఘాలను, జేఏసీ నాయకులను, కళాకారులను శాలువాలతో సన్మానించి షీల్డ్‌ను బహుకరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్‌లు బృంగిఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జిల్లెల్ల రాములు, రాకేష్‌శర్మ, నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, భాస్కర్‌రెడ్డి, బావండ్ల వెంకటేష్, సంతుయాదవ్, తదితరులు ఉన్నారు.

**భూత్పూర్, జూన్2, ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని ఆదివారం పలు పార్టీల నేతలు, ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, పలు సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు భూత్పూర్ చౌరస్తాలో జాతయ జెండానెగురవేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు బస్వరాజ్‌గౌడ్, మురళిధర్‌గౌడ్, మనెమోని, చంద్రశేఖర్‌గౌడ్, నారాయణగౌడ్(బీఆర్ఎస్), కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మందాడి నర్సింహ్మారెడ్డి, లిక్కి నవీన్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, లిక్కి విజయ్‌గౌడ్, హరియా నాయక్, లాలూ నాయక్(కాంగ్రెస్) పాల్గొని సంబురాలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ నాగయ్య, ఎంపిపి కార్యాలయం వద్ద చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి, ఎమ్మార్వో కార్యాలయం వద్ద రాజుయు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎంఓ ఎండి అబ్దుల్ రబ్‌లతో పాటు జెడ్పీహెచ్ఎస్ వద్ద హెచ్ఎం ఆనందమ్మ, న్యూ ఎరా హైస్కూల్ వద్ద కరస్పాండెంట్ విక్రాంతి కుమార్, ఠాగూర్ మెమోరియల్ స్కూల్ వద్ద కరస్పాండెంట్ గొడుగు వేదాంతం వెంకటయ్య, వివేకానంద విద్యాలయం వద్ద కరస్పాండెంట్ నర్సింహులు జాతీయ జెండాలనెగుర వేసి తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

**ఉప్పునుంతల, జూన్ 02 ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ జెండాను ఎగురవేశారు. ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిపి అరుణ నరసింహారెడ్డి, ఎమ్మార్సీ వద్ద ఎంఈఓ రామారావు, సింగిల్ విండో కార్యాలయం వద్ద డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు, గ్రామ పంచాయతీ వద్ద గ్రామ ప్రత్యేకాధికారి డా.నరెందర్, వ్యవసాయ కార్యాలయం వద్ద మండల విస్తీర్ణ అధికారిణి మంజుల, ఐకెపి కార్యాలయం వద్ద ఏపిఎం సైదులు, పశు వైద్యశాల వద్ద వైద్యాధికారి డా.నరెందర్, 30 పడకల ఆసుపత్రి వద్ద డా. బిక్కులాల్, సబ్ స్టేషన్ వద్ద అమర్‌సింగ్, పాఠశాలల వద్ద హెచ్ఎంలుజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్పీటిసిఅనంత ప్రతాప్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి నారాయణ, ఎంపిడిఓ కార్యాలయం సూపరింటెండెంట్ అమిదోద్దిన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, తిప్పర్తినరసింహారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ సూరం నారాయణ్‌రెడ్డి, ఆలూరి శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో సీఈఓ కొత్తరవిందర్‌రావు, ఎస్సై లెనిన్, మండల కోఆప్షన్ మెంబర్‌బాబుమియా, అన్నిశాఖలఅధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**రాజాపూర్, జూన్ 02 ప్రభాతవార్త:** జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం ముక్కోటి గొంతుకలు ఒక్కటై చేతనం అన్న గీతాలాపన మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతిధ్వనించింది. జై తెలంగాణ అన్న నినాదం అందరి నోటా వినిపించింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వాములైన తొలి, మలిదశ ఉద్యమకారులను గౌరవించుకుంటూ వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో దశాబ్ద ఉత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేశారు. ఆదివారం రాజాపూర్ మండల కేంద్రంలో దశాబ్దిఉత్సవాలను పురస్కరించుకుని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి సుశీల రమేష్ నాయక్, తహసిల్దారన కార్యాలయంలో తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ వరప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్, వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి నరెందర్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య, మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు వారి వారి కార్యాలయాల ముందు దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఒకనాడు స్వాతంత్ర ఉద్యమంతో తెల్లదొరలను తరిమికొట్టి మనదేశాన్ని నిలబెడితే, తర్వాత కాలంలో తెలంగాణ పోరాటం ద్వారా ఉద్యమకారులు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అలాంటి వారికి సముచిత గౌరవాన్ని ఇవ్వడమే మన నిజమైన నిజాయితీ అని ఎందరో అమరవీరుల త్యాగాలు, ఎందరో ఉద్యమకారుల పోరాటాలతో సాధించిన తెలంగాణలో అంది వచ్చిన పదవిని అలంకార ప్రాయంగా కాకుండా చిత్తశుద్ధితో పనిచేసి వారి పోరాటాలకు సార్థకత చేకూర్చుదామని పలువురు ప్రజా ప్రతినిధులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**మక్తల్, జూన్ 02 ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అమరవీరుల స్థూపం ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మక్తల్ ప్రాంత ప్రజల పోరాటం ఎన్నటికీ మరువలేనిదని తెలంగాణ రాష్ట్రం సాధన ఉద్యమంలో విద్యార్థుల త్యాగాలు వెలట్టలేనివి, త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం అనేక మంది ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టి అణిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ లక్ష్య సాధన కోసం అయితే పోరాటం చేశాము ఆ లక్ష్యం ఇంకా పరిపూర్తి కాలేదని ప్రజాస్వామ్య తెలంగాణ ద్వారానే పేద, అట్టడుగు వర్గాలకు న్యాయం దక్కుతుందని ఆవైపు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు మద్దిలేటి, బిసి ఐక్యవేదిక రామాంజనేయులుగౌడ్, రంగప్ప, డిటిఎఫ్ నాయకులు సూర్యచంద్ర, కెఎన్‌పిఎస్ లింగన్న, జుట్లరాములు, మొగులప్ప, క్రెమ్ అంజన్న, పాలెం వెంకటయ్య, బండారి చంద్రశేఖర్, క్రెమ్ హనుమంతు, పోలప్ప, బండారి శేఖర్, బేగరిసురేష్, తల్వార్ నరేష్, బండారి ఆనంద్, బేగరి సురేష్, తల్వార్ నరేష్, బండారి ఆనందద్, కర్నె రవికుమార్, బిల్డర్ తాయప్ప, సురేష్, గొల్లపల్లి నారాయణ, వెంకటేష్, రవికుమార్, వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**అమరచింత జూన్ 2 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం అమరచింతలో ఘనంగా నిర్వహించారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలంయలో మునన్సిపల్ చైర్పర్సన్ , మంగమ్మ , తహసిల్దార్ కార్యలయంలో తాసిల్దార్ , షేక్ చాంద్ బాషా, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులు జాతీయ జెండాలను ఎగరవేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాల త్యాగం చేసిన అమరవీరుల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ముందుకు సాగాలని వారన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరచింత మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ కళాకారూపాలను చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని ఆకర్షించారు అలాగే మండలంలో అన్ని ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరిగాయి.

**ఇటిక్యాల, జూన్ 02 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయించగా అందులో భాగంగా జూన్ 2 ఆదివారం రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల పదవ బెటాలియన్‌లో అసిస్టెంట్ కమాండెంట్ నరసింహస్వామి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ చిత్రపటానికి నివాళులర్పించి జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా కోదండపురం సిఐ కార్యాలయంలో సిఐ రవిబాబు, మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వెంకటేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. అంతే కాక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ నరెందర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓఅయూబ్, ఇందిరాక్రాంతికార్యాలయంలో ఎపిఎం కురుమన్న, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గురుకుల పాఠశాలలో, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ జెండాకార్యక్రమంలో జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐ భీమ్‌సేన్‌రావు, జూనియర్ అసిస్టెంట్ మహిళ ఉద్యోగులు అనిత, అరుణ, నాయకులు, శ్రీధర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, రాగన్న, రాముడు, పెద్ద లక్ష్మన్న పాల్గొన్నారు.






జాతీయ పతాకావిష్కరణలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే


తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోని బిఆర్ఎస్ పార్టీ

**వీపనగవడ్ల, జూన్ 2 ప్రభాతవార్త:** మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని టిఆర్ఎస్ పార్టీ ఎక్కడా కూడా ఉత్సవాలు జరుపుకోకపోవడం విశేషం ఆ పార్టీ రాష్ట్ర అద్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా పార్టీ కార్యకర్తలు జరుపుకోవాలని పిలుపు ఇచ్చినప్పటికి ఈ మండల కార్యకర్తలు దాన్ని ఏమాత్రం నిర్వహించకుండా పెడచెవిన పెట్టారని చెప్పవచ్చు గతంలో అధికారంలో ఉన్నప్పుడు మండల కేంద్రంలో కానీ వివిధ గ్రామాలలో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్న బిఆర్ఎస్ పార్టీ కనీసం తెలంగాణ ఆవిర్భావం రోజు సందర్భంగా నైనా జాతీయ జెండాను ఎగురవేసి నెమరు వేసుకోవడం అధికారం కోల్పోయిన తర్వాత వారి నిరుత్సాహానికి కారణం అని ప్రజలు అనుకుంటున్నారు. వారి కార్యకర్తలు కూడా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవాలని ఏంటిదని ప్రశ్నించుకుంటున్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ఉద్యమకారులకు సముచిత స్థానం

- డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్‌గౌడ్
- మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 02 ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం ఉంటుందని డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఆవరణలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. చంద్రకుమార్‌గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత్రి సోనియమ్మ ఈ ప్రాంత ప్రజల కష్టాలను చూసి చలించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి 60 ఏళ్ల కలను సాకారం చేశారని గుర్తు చేశారు. పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసినా ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత ఆమెకే దక్కిందని అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోలేదన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తిస్తుందని, వారికి తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్, ఏపి మిథున్‌రెడ్డి, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్,


జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు

సీనియర్ నాయకులు ఎస్పీ వెంకటేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు బెక్కరి అనిత, అన్వర్‌పాషా, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలీ, నయీమొద్దిన్, ఆవేజ్, చంద్రశేఖర్, సుభాష్‌పత్రి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యానికి సహాయం


వరుణ్‌కుమార్‌కు ఆర్థిక సహాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

**కల్వకుర్తిటౌన్, జూన్02 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీకి చెందిన వరుణ్‌కుమార్ అనే యువకుడు బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. సమాచారం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు వరుణ్‌కుమార్‌ను ఆదివారం పరామర్శించి ఫౌండేషన్ తరుపున రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ చిన్న వయస్సుల్లో పెద్ద వ్యాధితో బాధపడుతున్న వరుణ్‌కుమార్‌కు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలన్నారు. దాతలు ఎవరైన 9346780193 నెంబరుకు ఫోన్ పేలేదా గూగుల్‌పే చేసి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మాజీ సిఎంను కలిసిన డిసిసిబి డైరెక్టర్


మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును కలిసిన డిసిసిబి డైరెక్టర్ సత్తు భూపాల్‌రావు

**ఉప్పునుంతల, జూన్02 ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది వారోత్సవాల్లో భాగంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, అచ్చంపేట కౌన్సిలర్ మనుపటేల్, పదర జడ్పీటిసి రాంబాబులు కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదే విధంగా మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిని కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్సీ గెలుపుపై బిఆర్ఎస్ నాయకుల సంబరాలు



**రాజాపూర్, జూన్ 02 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన నవీన్‌రెడ్డి విజయం సాధించడంతో రాజాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీగా నవీన్‌రెడ్డి గెలుపొందాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి ఎదురుదెబ్బ పాలమూరు నుండి ఆరంభం అయిందని ఇకముందు బిఆర్ఎస్ పార్టీ బలపడుతుందని కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బలు తగలడం ఖాయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటిసి మోహన్‌నాయక్, వైస్‌ఎంపిపి మహిపాల్‌రెడ్డి, ఎంపిటిసి శేఖర్‌గౌడ్, మాజీ ఎంపిపినర్సింలు, మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి, యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, రమేష్ నాయక్, విజయ్ కుమార్, యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపు పట్ల హర్షం

**ఉప్పునుంతల, జూన్ 02 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్సీగా బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి అధ్యక్షులు రవిందర్‌రావు, డిసిసిబి డైరెక్టర్ సింగిల్ విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, అచ్చంపేట పాల శీతలీకరణ ఛైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డిలతో పాటు పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ గెలుపుతో తమపై మరింత బాధ్యతపెంచిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని వారన్నారు.

## సోనియాగాంధీ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో పొందుపరచాలి


వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**మక్తల్, జూన్ 02 ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ కలను సాకారం చేసిన సోనియాగాంధీ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో పొందుపరచాలని స్థానిక ఎమ్మెల్యే, తహసిల్దార్లకు వినతి పత్రం కాంగ్రెస్ మున్సిపల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడానికి ఎంతో ధైర్యం చేసి పార్లమెంట్ తలుపులు మూసి తెలంగాణ బిల్లును ఆమోదింపజేసి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను గుర్తించి అమరవీరుల త్యాగాలను, ఆత్మ బలిదానాలకు చలించి నాలుగు (4) కోట్ల తెలంగాణ ప్రజల కోరిక మేరకు ఈ రాష్ట్రం కొరకు చూపిన తెగువ, సాహసం, తెలంగాణ జాతి ఎప్పటి మరువదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఎప్పటికి ఆ మహనీయురాలు నిలిచిపోయే విధంగాపాఠ్యపుస్తకాల్లో వారిజీవిత చరిత్రను పొందు పరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎర్రవల్లిలో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు



**ఇటిక్యాల, జూన్ 02 ప్రభాతవార్త:** ఆదివారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ఒకవైపు అలాగే ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఉప ఎన్నిక కౌంటింగ్ ఆదివారం నిర్వహించగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిపై 108 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎర్రవల్లి చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భీమేశ్వర్‌రెడ్డి, రాగన్న, కృష్ణసాగర్, రాముడు, కృష్ణ సాగర్, ఆంజనేయులు, లాలుభాషా, జమ్మన్న, కృష్ణ పాల్గొన్నారు.

## పట్టపగలే ఇంట్లో చోరీ

**వీపనగండ్ల జూన్2 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో ఆదివారం నాడు ఒక ఇంట్లో పట్టపగలే 10:30 ఉదయం ఆ ప్రాంతంలో ఒక ఇంట్లో చోరీ జరిగి 56000,8 తులాల బంగారు 13 తులాల వెండి ఆభరాణాలను చోరీకి గురైనట్లు ఆ చుట్టుపక్కల గ్రామస్తులు తెలిపారు. దొంగతానానికి గురైనటువంటి ఇంటి యజమాని సత్యనారాణ యాదవ్ ఈ విషయాన్ని తెలిపారు. అయితే ఉదయం 10 గంటలకు తాను ఇంటికి తాళం వేసి వనపర్తిలో బట్టలు తీసుకోవడానికి వెళుతుండగా మార్గమధ్యలో ఈ విషయం తెలిసి రిటర్న్ రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఆ వెంబడి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కూడా ఆయన తెలపారు. ఈ విషయాన్ని స్దానిక ఎస్సై నందికర్ నాయుడువిచారణ చేస్తున్నట్లు తెలిపారు.అయితే చోరీ అయినటువంటి ఇంటి నుండి ఎవరు పోయారు ఎక్కడికి వెళ్లారు ఈ దొంగతనం ఎలాజరిగిందని అంశంపై క్లూటీంను తెప్పించి దొంగతనానికి గురైనటువంటి ఇంటిలో వేలిముద్రలు సేకరించి దర్యాప్తు జరుగుతున్నట్లు తెలిపారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీని అవమాన పరిచారని పద్మశాలి కులస్థుల నిరసన



**గద్వాల ప్రతినిధి జూన్ 2 ప్రభాతవార్త:** రాష్ట్ర అవిర్భాన, దషాబ్ది వేడుకల సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీని అవమాన పరిచారని జిల్లా పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలో కొండా లక్ష్మణ్ బాబుజీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఈదమ్మ గుడి చౌరస్తాలో. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కీర్తి శషులు శ్రీ కొండా లక్ష్మణ్ బాబుజీ విగ్రహానికి పద్మశాలి కులస్థులు పూలమాలవేసి ఘనంగా సత్కరించి నివాళులర్పించారు. శ్రీ కొండా లక్ష్మణ్ బాబుజిగా చేసిన త్యాగాల గురించి తెలంగాణ కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ రావడానికి ఎన్నో ఉద్యమాలు చేశారు అన్నారు. తన ఆస్తిని లెక్కచేయకుండగా తన మంత్రి పదవి కూడా లెక్కచేయకుండా తన ఆస్తిని వదులుకొని మంత్రి పదవివదులుకొని తెలంగాణ కొరకు ఉద్యమంలో ముందుండి నాయకత్వాన్ని నడిపారన్నారు. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి 1969 లో జైలుకు వెళ్లరు అన్నారు. తెలంగాణ కొరకు ఎన్నో ఉద్యమ కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తికి అవమానం చేశారు అన్నారు. పద్మశాలి కులంలో పుట్టి న ఉద్యమకారుడికి గద్వాల పట్టణంలో నడిబోడ్డున ఉన్న శ్రీ కొండా లక్ష్మణ్ బాబుజీ విగ్రహాన్ని అధికారులు విస్మరించడం చాలా విచారకరం, చాలా బాధాకారం అన్నారు. బాబుజీని విస్మరించిన ప్రభుత్వ అధికారులు పై చర్యలు తదీసుకోవాల న్నారు. నిరసన వ్యక్తం చేస్తూపై అధికారులు వీరి పైన చర్యలు తీసుకో వాలని కొండ లక్ష్మణ్ బాబుజీ విగ్రహం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉపాధ్యక్షులు పులిపాటి వెంకటేష్, అక్కల రమాసాయిబాబ, రాష్ట్ర చేనేత ఐక్యవేదిక కార్యదర్శి మేడం రామకృష్ణ, పట్టణ పద్మశాలి అధ్యక్షులు నామాలశ్రీకాంత్,జిల్లా కోశాధికారి చిలువరి ప్రభాకర్, గడ్డం శ్యామ్, సామి బాబ, సురేష్, అక్కల విశ్వనాథం, అక్కల శాంతారాం, పారుపల్లి రఘు, చిన్నినాగరాజు కొంకతి పెంటన్న,సంబరి రాఘవేంద్ర, పుట్ట నరసింహులు, విజయ్, రాజేష్, శ్రీనివాసులు, ఏరువ శ్రీనివాసులు, కొంకతి వెంకటస్వామి పాల్గొన్నారు.

## పాలకుల నిర్లక్ష్యంతో అలంకరణకు నోచుకోని అమరవీరుల స్థూపం



**అలంపూర్ జూన్2 ప్రభాతవార్త:** తెలంగా ణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో చిన్నబోయిన అమరవీరుల స్థూపం అమరుల త్యాగాలను గుర్తిస్తూ, వడ్డేపల్లి, మున్సిపల్‌లోని శాంతినగర్‌లో నిర్మాణం అయిన అమరవీరుల స్థూపం సాక్షాత్తు నిండు దశాబ్ది ఉత్సవాలలో అలంకరణకు నోచుకోలేదంటే అధికారులకు అమరవీ రుల పట్ల ఏపాటి గౌరవం ఉందో ఇట్టే తెలుసు కోవచ్చని ఎమ్మార్పీఎస్ జాతీయ సభ్యులు కొంకల భీమన్న మండిపడ్డారు. ఈ విషయం గురించి స్థానిక మున్సిపల్ కమిషనర్‌ను కానీ, మండల తాహసిల్దార్ దృష్టికి తీసుకెళితే ఒకరిపై ఒకరు సాకులు చెప్పడం ఎంతవరకు సమంజసం అని తీవ్రంగా మండిపడ్డారు. ఖంగుతిన్న సామాన్య ప్రజలు, ఇంతకీ వీళ్ల ఆంధ్ర అధికారుల తెలంగాణ అధికారులా అంటూ రోడ్డున పోయే పాద చారుల సైతం విస్మయానికి గురి అవుతున్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే అమ రవీరుల స్థూపం పట్ల అలంకరణ దృష్టి పెట్టని స్థానిక మున్సిపల్ కమిషనర్‌ను తాహసిల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండు చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తూ,భారీ నిరసన,ధర్నా కార్యక్రమాలు చేపడుతామని ఎమ్మార్పీఎస్ ఉద్యమ జాతీయ సభ్యులు కొంకల భీమన్న అన్నారు.

## అనన్యరెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**అడ్డాకుల,జూన్ 02 ప్రభాతవార్త :** ఆల్ ఇండియా సివిల్ టాపర్‌గా దోనూరు అనన్యరెడ్డి జాతీయ స్థాయిలో సివిల్స్‌లో మొదటి ప్రయత్నంలోనే ఉత్తమ ర్యాంకు సాధించి మొదటి సారిగా ఆదివారం వారి సొంత గ్రామం పొన్నకాల్‌కు విచ్చేసిన సందర్బంగా దోనూరు అనన్యరెడ్డిని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామంలో గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో పూజలు చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ అటు తల్లిదండ్రులకు ఇటు పుట్టిన గ్రామానికి పేరు ప్రతిష్టలు రావడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి, జిల్లా కార్యదర్శి గంగుల విజయమోహన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, వేగనాత్, సత్యనారాయణరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంతోషం వ్యక్తం చేసిన బైరంపల్లి ప్రజలు

**మాగనూరు, జూన్ 02 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పలు గ్రామ పంచాయతీలలో భాగంగా ఆమ్లెట్ గ్రామ పంచాయతీ ఉన్నందున ప్రతినెల రేషన్ తీసుకువెళ్లడానికి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీహరి మాగనూరు మండలంలో రేషన్ షాపును మంజూరు చేశారు. బైరంపల్లి గ్రామ ప్రజలు ఈ విషయం పట్ల ఎమ్మెల్యే తమ కష్టాలు తెలుసుకుని రేషన్‌షాప్‌ను మంజూరు చేయించినందుకు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో కర్ణాటక సరిహద్దుకు దగ్గరగా ఉన్నందున ఇప్పటివరకు ఎవరు మా గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కష్టాలు తీర్చిందని ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మరెన్నో బైరంపల్లి గ్రామంపై గ్రామ ప్రజలపై అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని ఎమ్మెల్యే ఫొటోకు క్షీరాభిషేకం చేయించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గెలుపు పట్ల సంబురాలు

**కొత్తకోట జూన్ 2 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి, గెలుపు పట్ల ఆదివారం కొత్తకోట లో బిఆర్ఎస్ నాయకులు బానసంచాలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వామన్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలుపు సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు కూడా ఇదే విధంగా ఉంటాయని బిఆర్ఎస్ పార్టీకి మంచి రోజులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ వైస్ చైర్మన్ జయమ్మ,పట్టణ అధ్యక్షులు బాబురెడ్డి, గాడిల ప్రశాంత్, యాదగిరి, రవీందర్‌రెడ్డి, అయ్యన్న, కటికే శ్రీను,నగేష్, మన్యం,రాములు యాదవ్, నాగన్న, నెహ్రూ , మహేష్, రవి, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ

**● ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**





**గద్వాల ప్రతినిధి జూన్ 2 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని డీకే . బంగ్లా లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భన దినోత్సవం శుభాకాక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్టాన్ని ఒకరు తెచ్చారు, అని ఒకరు ఇచ్చారని సంకలు గుద్దుకుంటున్నారని కానీ అది నిజం కాదన్నారు. భారతీయ జనతా పార్టీ మాజీ కేంద్ర మంత్రి సుస్మా స్వరాజ్ పార్లమెంట్ లో తెలంగాణ వచ్చిందని అన్నారు. ఒక కుటుంబం, ఒక వ్యక్తి ద్వారా తెలంగాణ రాలేదని, ఇది ప్రజలకు తెలుసని, తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది బలిదానాలు చేసుకుంటున్న సమయంలో మాజీ కేంద్ర మంత్రి సుష్మ స్వరాజ్ యువకులకు ధైర్యం చెప్పారని, అందుకనే తెలంగాణ చిన్నమ్మని సుష్మ స్వరాజ్ ని పిలుస్తారని అన్నారు.భారతీయ జనతా పార్టీ మద్దతు లేకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, కౌన్సిలర్లు రజక జయ శ్రీ, కుమ్మరి శ్రీను, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రజక నరసింహులు, కృష్ణ రాజు, గీతా రెడ్డి, పాండు , ఢిల్లీ వాల్మాక్రిష్ణ, డబ్బిలేటి నరసింహ, మోహన్ రెడ్డి, గౌడ్, మిర్చి శ్రీను , రాజు, ఓంకార్, రమేష్, ఉన్నారు.

**వీపనగండ్ల జూన్2 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వీపనగండ్ల మండలంలో కాంగ్రెస్ పాంర్టీ ఆద్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం గనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్రంలో జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ గ్రామ అద్యక్షుడు నక్క విష్ణు ఎగరవేశారు అనంతరం వీపనగండ్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోదాల బీరయ్య యాదవ్ ,నాయకులు రైతుబందు మాజీ అధ్యక్షుడు ఎతం కృష్ణయ్య రవీందర్ రెడ్డి సగనమోని వెంకటస్వామి ఆలియాస్ వైయస్ వెంకట్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అప్పటి అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చి తెలంగాణ అమరవీరుల త్యాగాలకు ప్రతిరూపంగా వారి ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ అన్ని రకాల అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించినటువంటి వ్యక్తి సోనియాగాంధీ ఈ సందర్భంగా అన్నారు. ఆదివారం నాడు జరిగిన ఈ ఆవిర్భావ వేడుకలలో బాణాసంచాలు కాల్చి ఘనంగా కాంగ్రెస్ పార్టీ కి చెందిన గోపాల్దిన్నె బాల్‌రెడ్డి రంగవరం బుచ్చన్న వెంకటేశ్వర రెడ్డి రఘు సంగం వెంకటస్వామి నరేందర్ రెడ్డి చాకలి గోపి బసవరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**మూరు మోగిన జయ జయహే తెలంగాణ:** వీపనగండ్ల మండలంలోని పలు గ్రామపంచాయతీలు ప్రజలు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఏడున్నర గంటల వరకు జయ జయహే తెలంగాణ పాట మారుమోగింది వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో పాఠశాలలో గ్రామపంచాయతీలలో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో వెటర్నరీ పోలీస్ స్టేషన్ తదితర కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేసి ఆయా అధికారులు ప్రజాప్రతినిధిలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయాంలో ఎంపీపీ కమలేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవ ఎగురవేసే అంతకన్నా ముందు జయ జయహే తెలంగాణ జనని జయ కేతనం అనే పాట మారు మోగింది. అటు తర్వాత ఆయన జెండా ఎగురవేసి అనంతరం మాట్లాడుతూ పది సంవత్సరాల కిందట తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేవ్ నుండి సాధించుకుని మన పరిపాలన మనం స్వరాష్ట్రంలో కొనసాగించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణలో ప్రాజెక్టులు తదితర అంశాలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేసే ప్రయత్నం కొనసాగిందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. వారితో పాటు మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య , ముంత మల్లయ్య ఎంపిటిసి గుండ్ల భాస్కర్ ,రెడ్డి ఎస్ వెంకట స్వామి అలియాస్ వైఎస్ గ్రామ అద్యక్షుడు నక్క విష్ణ తదితరులతో పాటు అధికారులు ఎంపీడీఓ శ్రీనివాసరావు ఎస్సై వ్యవసాయఅధికారి డాకేవ్వర్ గౌడ్ సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రెవెన్యూ కార్యాలయం దగ్గర తహసిల్దార్ వరలక్ష్మి గ్రామపంచాయతీలోఆయాపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**చిన్నచింతకుంట,జూన్ 2 ప్రభాతవార్త:** అమరుల త్యాగఫలమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని గ్రామ సచివాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణయ్య, మండల మహిళా సమాఖ్య కార్యాలయం ముందు ఎపిఎం విష్ణ చారి, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ రాజేష్‌ఖన్నా, పోలీస్ స్టేషన్ లో ఎస్సై శేఖర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రత్యేక తెలంగాణరాష్ట్ర సాధనకై సకల జనుల పోరాటాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఆయా రాజకీయ పక్షాల నేతలు పాల్గొన్నారు.

**మల్దకల్,జూన్ 2 ప్రభాతవార్త:** అమరుల త్యాగాలు టిఆర్ఎస్ పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిందని ఎంపీపీ వై రాజారెడ్డి, వైస్‌ఎంపీపీ వీరన్న, అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో, ఎంపీపీ రాజారెడ్డి, వైస్ ఎంపీపీ వీరన్న చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. అదే విధంగా తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు ఎన్నో సంవత్సరాల అలుపెరగని పోరాటం, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. తొలి, మలి దశ ఉద్యమంలో ఎందరో తమ అసువులను బాసి తెలంగాణ సాధించారని, తెలంగాణ వస్తే, ఈ ప్రాంతం అన్ని వర్గాల ప్రజలు బతుకుతెరువు బాగుంటుందని ఆశించి ప్రాణాలకు తెగించి పోరాటం సాగించారని అన్నారు. సాధించుకున్న తెలంగాణలో నాటి ఉద్యమ దృశ్యాలు తనకు ఎప్పటికి కళ్ల ముందే సాక్షాత్కరిస్తున్నాయని అన్నారు. 2014 నుంచి నేటి వరకు తెలంగాణ ఎలా అభివృద్ధి అయిందో తెలియజేసేందుకు 21 రోజులు తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు నిర్వహించుకున్నామని, సంక్షేమం, అభివృద్ధి రెండు పోటీపడి రాష్ట్రంలో నడుస్తున్నాయని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా మాజీ ముఖ్యమంత్రి పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ జుబేర్ , మొహిద్దీన్, ఎంపీడీవో హరికృష్ణ, టిఆర్ఎస్ నాయకులు మధు, నరేందర్, మాజీ కోఆప్షన్ మెంబర్ మహబూబ్‌అలీ,తాహసిల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.

**కొత్తకోట జూన్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కొత్తకోటలో ఘనంగా జరిగాయి ముందుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీపీ గుంత మౌనిక తహసిల్దార్ కార్యాలయం డిప్యూటీ శివకుమార్, వ్యవసాయ కార్యలయం దగ్గర ఎడి, మహిళా సమాఖ్య భవనం దగ్గర ఎపీఎం ఉపాధి హామీ భవనం దగ్గర ఎపిఓ రాములు, గ్రంధాలయం దగ్గర ఆంధ్రజ్యోతి రాములు జెండా ఎగురవేశారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయమ్మ, చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వామన్ గౌడ్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచుపల్లి యాదవ్ పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, పల్లెపాగు ప్రశాంత్, గాడిల ప్రశాత్, మీషెక్, బాబు, కర్ణాకర్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, బోయేజ్, కృపారెడ్డి, శేఖర్‌రెడ్డి, సుభాస్ , సాయిలు యాదవ్, నరేందర్ సాగర్, పెంటన్న యదవ్ , రామ్మోహన్ రెడ్డి,అయ్యన్న, బాబురెడ్డి, సంధ్య రవీందర్‌రెడ్డి, సంజీవుడు, నవీన్, శ్రీకాంత్ , శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**అడ్డాకుల,జూన్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ద ఉత్సవాలు నేటితో పదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం అడ్డాకుల మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి జాతీయజెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర సాధనకు తెలంగాణ ఉద్యమానికి సోనియాగాంధి సహకారం అందించడంతో పాటు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో సోనియాగాంధి కీలక పాత్ర పోషించారని క్షీరాభిషేకంతో కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి, మండల యూత్ అధ్యక్షులు శరత్‌కుమార్‌రెడ్డి, ఎంపిపి దోనూరు నాగార్జునరెడ్డి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, జిల్లా కార్యదర్శి గంగుల విజయమోహన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంగుల శ్రీనివాస్‌రెడ్డి, దశరథ్‌రెడ్డి, వేగనాథ్, శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిజినపల్లి,జూన్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికి పదేళ్లు పూర్తి చేసుకుని 11వ ఏట అడుగిడుతున్న సందర్భంగా ఆదివారం మండలంలోని అన్ని గ్రామల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తెలంగాణ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కృషి చేసిన వారిని గుర్తు చేసుకుని తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా, తెలంగాణ ఘనకీర్తి దశ దిశలా చాటేలా పండగ వాతావరణంలో జరుపుకోవడం ఆనందమన్నారు. తహసిల్దార్ శ్రీరాములు ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయ శాఖ ఏఓ నీతి, ఐకెపి ఎపిఎం రజిత ఎస్సై నాగశేఖర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బాలరాజుగౌడ్, పాలెం వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డా. ఎం. మల్లారెడ్డి, కెవికె కో ఆర్డినేటర్ డా. ప్రభాకర్‌రెడ్డి, ఆయా శాఖల ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలనునిర్వహించారు.కార్యక్రమాల్లోఎంపిడిఓ కథలప్ప, ఎంపీఈఓ రాములు నాయక్, వైస్ ఎంపిపి చిన్నారెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

**రేవల్లి జూన్ 2 ప్రభాతవార్త :** రేవల్లి మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ శ్రీశైలం , ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర తహసిల్దార్ కార్యాలయం దగ్గర తహసిల్దార్ లక్ష్మిదేవి రేవల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తిరుపతి రెడ్డి జెండా ఎగురవేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**పెద్దమందడి జూన్2 ప్రభాతవార్త:** పెద్దమందడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం అధ్యక్షులు పి విష్ణువర్ధన్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈఓ సిబ్బంది ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సత్యరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నరేష్, మన్యంకొండ, వెంకటయ్య, మాజీ జడ్పిటిసి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు , మాజీ సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్వర్లు , పల్లె సత్యనారాయణ, ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, పెంటయ్య, శేఖర్ రెడ్డి, మణిగిల్ల మాజీ సర్పంచ్ కొండ రవీందర్ రెడ్డి, వాకిట బలరాజు, ముప్పూరి నాగరాజు,నాగన్న యాదవ్,రాజుయాదవ్(ట్రాక్టర్)రైతులు పాల్గొన్నారు.

**అయిజ జూన్ 2 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఏర్పడి 10 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర అయిజ అచలపక్ష కమిటీ అమరులకు గణ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి వందల మందికి పైగా ప్రజలు తరలి వచ్చి నివాళులర్పించడం విశేషం.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధనలో తొలి దశ, మలిదశ ఉద్యమం అనేకమంది అసువులు బాసారని వీరిత్యాగాల వల్లేరాష్ట్రం ఏర్పడిందని,ఈ సందర్భంగా కొవ్వ త్తులతో నివాళులర్పించారు. అయిజ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని ప్రజా సమస్యల కొరకు పోరాడే తత్వము అయిజ ప్రజల రక్తంలోనే ఉందని అందరు కొనియాడారు. అదేస్ఫూర్తిని ప్రజల సమస్యలపై స్పందించాలని ఆశిస్తామని అన్నారు.

# హీరో సుమన్‌కి ఘనంగా సన్మానం

**గద్వాల ప్రతినిధి జూన్2 ప్రభాతవార్త:** ప్రముఖ స్టార్ హీరో సుమన్ స్దానిక బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. అదివారం గద్వాల జిల్లా గద్వాల కేంద్రంలోని మోర్ సూపర్ మార్కెట్ సమీపంలో నూతన ఎద్దుల కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ బట్టల షాపు ప్రారంభోత్సవానికి విచ్చేసిన సినీ హీరో సుమన్ ను పర్యటనలో భాగంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి స్వగృహానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే తల్లిని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడడం జరిగింది.అదేవిధంగా ఆమె యోగక్షేమాలను అడిగి తెలుకుని ఆత్మీయంగా పలకరించారు.ఎమ్మెల్యేని అడిగామని చెప్పనున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సినీ హీరో సుమనర్ ని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, ఉమ్మడి జిల్లా కెటిఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణ కుమార్ రెడ్డి, కౌన్సిలర్స్ మురళి , నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు,దౌలు, మాజీ చైర్మన్ జి. వేణుగోపాల్ శాలువా కప్పి పుష్ప గుచ్చం గనంగా సత్కరించారు.



హీరో సుమన్‌ను సన్మానం చేస్తున్న మాజీ చైర్మన్ శ్రీధర్ గౌడ్

## అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ

మొదటి పేజీ తరువాయి భాగం..

ద్వారా విద్యార్థుల నమోదు శాతం పెరుగుతుందని ప్రభుత్వం బావిస్తోందని తెలిపారు. పాఠశాలలో అవసరమైన పనులన్ని గ్రామాల్లో స్వయం సహాయక సంఘాలతో చేయించిందన్నారు. పిల్లల యూనిఫామ్‌లను కుట్టించే పనులను వారికే అప్పగించిందని జరిగిందని, జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకుఆర్థికచేయూతనుఅందించేకార్యక్రమాలుచేపట్టడం జరుగుతుందన్నారు. పేదరిక నిర్మూలన, ఆర్థిక సమానత్వం సాధించడానికి విద్యకు మొదటి ప్రాధాన్యం ఉందని . ప్రతి ఒక్కరూ చదువుకునే విధంగా కృషి చేయాలని కోరుచున్నారన్నారు. అమ్మాయిల చదువు ఇంటికి వెలుగు అవుతుంది కాబట్టి అమ్మాయిలను కేవలం పదవతరగతి లేదా ఇంటర్మీడియట్ వరకు మాత్రమే కాకుండా ఉన్నత విద్యలు చదివించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించటమే కాకుండా నైపుణ్య వంతులైనా ఉపాధ్యాయుల ద్వారా బోధన జరుగుతుందన్నారు. అందువల్ల తల్లిదండ్రులు , పిల్లలను ప్రైవేటుపాఠశాలలో కాకుండాప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ఎన్నికల కోడ్ రావడం వల్ల అన్ని పథకాలు అమలు చేయలేక పోయామని, భవిష్యత్తులో ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన వారికి అందించే విధంగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలియజేస్తుందన్నారు. భారత దేశంలో ప్రభుత్వాలు ప్రజాస్వామ్య యుతంగా ప్రజలచేత ఎన్నుకోబడతాయని, ప్రజలు ఓటు అనే ఆయుదం ద్వారా తనకు నచ్చిన వ్యక్తిని పాలకుడిగా ఎన్నుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందని అన్నారు. ఎన్నికలు పారదర్శికంగా, నిష్పాక్షపాతంగా నిర్వహించినప్పుడే ప్రజా స్వామ్య విలువలు నిలబడతాయని పెర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికలను వనపర్తి జిల్లాలో అత్యంత పారదర్శకంగా నిర్వహించడంలో సహకరించిన జిల్లా ప్రజలు, రాజాకీయ ప్రతినిధిలు, పోలీస్ శాఖ, జిల్లా యంత్రాంగం నుండి అహర్నిశలు పని చేసిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తిని కోనసాగిస్తూ ప్రజాస్వామ్య కాపాడుతూ జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. మన రాజ్యాంగ నిర్మాతలు ఆశించినట్లు ప్రగతి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రతి ఒక్కరం పరస్పర సహకారంతో శక్తివంచన లేకుండా కృషి చేద్దామని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు శాంతి భద్రతల నిర్వహణలో అహర్నిశలు కృషి చేస్తున్న జిల్లా పోలీస్ యంత్రాంగానికి , ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు నా హృదయపూర్వక ధన్యావాదాలు తెలియజేస్తున్నానన్నారు. అలాగే కార్యక్రమంలె పాలొన్న బాలికలకు నా ఆశిసులు అందజేస్తు మీ అందరికి మరొక్కసారి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాననని తెలియజేస్తూ కలెక్టర్ ప్రసంగాన్ని ముగించారు.కార్యక్రమంలో ఎస్పీ రక్షిత కే మూర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, వనపర్తి మున్సిపల్ పుట్టపాకుల మహేష్, ఎంపీపీ కిచ్చారెడ్డి, డీఎస్పీవెంకటేశ్వర్లు, ఏఓభానుప్రకాష్, ఆర్డిఓ పద్మావతి, జడ్పి సీఈఓ యాదయ్య డిప్యూటీ సిఈఓ,రామ మహేవ్వర్, జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నిరంతర ప్రగతిశీల రాష్ట్రంగా యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుంది

మొదటి పేజీ తరువాయి భాగం..

కార్యక్రమం చేపట్టిందని, తొలి విడతగా జిల్లాలోని 4 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 4 రైతు వేదికల నుంచి రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా రాష్ట్ర అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులతో ముఖాముచ మాట్లాడే ఏర్పాట్లు చేసిందన్నారు. మన జిల్లాను అభివృద్ధి పథంలో ఉంచడానికి పనిచేస్తున్న ప్రభుత్వ యంత్రాంగానికి, దశ, దిశ నిర్దేస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి వర్యులు,జిల్లా మంత్రి వర్యులు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, పార్లమెంట్ సభ్యులకు, శాసన మండలి సభ్యులకు, శాసన సభ్యులకు, అభివృద్ధి కార్యక్రమాల్లో పూర్తి సహకారాలు అందిస్తున్న సమస్త ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మరియు శాంతిభద్రతల నిర్వహణలో అహర్నిశలు కృషి చేస్తున్న జిల్లా పోలీస్ యంత్రాంగానికి, జిల్లా అధికారులకు, సిబ్బందికి హృదయ పూర్వక ధాన్యవాదాలు తెలిపారు. అనంతరం కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, ఎస్పీ వైభవ్ రఘునాథ్‌తో కలిసి తెల్కపల్లి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన అమరుడైన జంగం శంకర్ కుటుంబ సభ్యులను శాలువాలతో సన్మానించారు. తెలంగాణ సారథి కళాకారుల బృందం అమరవీరులను స్మరిస్తూ వీరుల్లారా, వీర వనితల్లారా అనే గేయాన్ని ఆలపించారు. అంతకు ముందు రాష్ట్ర అవిర్భావ వేడుకలకు హాజరైన కలెక్టర్‌ను జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## నకిలీ పత్తి విత్తనాల నిందితులు అరెస్ట్

**రిమాండ్‌కి తరలించిన పోలీసులు**



**అలంపూర్ జూన్ 2 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం పుల్లూరు టోల్ గేట్ వద్ద గురువారం రాత్రి 11 సమయంలో ఓ వాహనంలో నకిలీ విత్తనాలను అక్రమంగా తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. అయితే ఈ కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ మేరకు ఆదివారం ఐదుగురు నిందితులను పట్టుకుని రిమాండ్‌కి తరలించినట్లు సీఐ రవిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జోగులాంబ క్షేత్రం



**అలంపూర్ జూన్2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక శక్తి పీఠం కలిగిన ప్రముఖ శైవ క్షేత్రం ఐదవ శక్తి పీఠమైన అలంపూర్ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఆలయ అధికారులు విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆలయాలను ఇలా విద్యుత్ దీపాలతో సుందరంగా ముస్తాబు చేశారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవవేడుకలను ఘనంగానిర్వహించినట్లు ఆలయఈఓ పురేందర్ తెలిపారు. విద్యుత్‌దీపాలఅలంకరణలోఆలయాలు పర్యటకులను భక్తులను ఆకట్టుకున్నాయి.

## 1969 ఉద్యమకారుల విగ్రహాలకు నివాళులు అర్పించిన జడ్పీ చైర్మన్



**గద్వాల ప్రతినిధి జూన్ 2 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ చైర్పర్సన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరితా తిరుపతయ్య 1969 ఉద్యమ కారుల విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను గౌరవించి అక్కడే ఘనంగా సన్మానించడం జరిగిందని 1969 ఉద్యమకారుల సంఘం నాయకులు మోహన్ రావు, అచ్చన్న గూడ్ల తెలిపారు. మున్సిపల్ చైర్మన్ అదేవిధంగా జిల్లా కలెక్టర్ కూడా అమర వీరుల విగ్రహాలకు నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణదినోత్సవ పండుగ సందర్భంగాకలెక్టర్ అమరవీరుల కుటుంబ సభ్య లను సన్మానము చేసినారు. తొలి దశ, మలిదశ ఉద్యమకారులు గద్వాల జిల్లా ప్రజలు హర్షం వెలిబుచ్చినారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం కన్నుల పండుగగా ముగిసిన తరువాత ఉద్యమాకారులు సీనియర్ సిటిజన్ పోరం వారు కే మోహన్‌రావు, ఎస్.పి అచ్చన్న గౌడ్ జిల్లా కలెక్టర్ ని ఘనంగా సత్కరించారు.